శ్రీశైల మల్లన్న సన్నిధిలో రవాణశాఖ మంత్రి

శ్రీశైలంలోరవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

శ్రీశైలం, ఆగస్టు 5 : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ రాష్ట్ర రవాణ శాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. సోమవారం ఉదయం ఆలయ ప్రధాన గోపురం వద్దకు వచ్చిన ఆయనకు ఆలయ ఈవో పెద్దిరాజు, అర్చక వేదపండితులు ఘనంగా స్వాగతం పలికి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అమ్మవారి ప్రాకార మండపంలో వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఈవోతో పాటు పీఆర్‌వో శ్రీనివాసరావు, ఏఈవో హరిదాస్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, ఆగస్టు 5: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పాలమూరు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యంతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. పాలమూరు చౌరస్తాలో మానవహారంగా ఏర్పడ్డారు. మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పేర్కొన్నారు. కేఎల్ఐ ఎత్తిపోతల పథకం 29వ ప్యాకేజీ ప్రధాన కాల్వ ద్వారా వస్తున్న కృష్ణా సాగుజలాలకు సోమవారం కల్వకుర్తి మండలం జీడిపల్లి వద్ద ఎమ్మెల్యే పూజలు చేశారు. అంతకుముందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 101 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, వైస్ చైర్మన్ షాహెద్, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, మెప్మా, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బంది ఆర్డీవో శ్రీను, తాసీల్దార్ ఇబ్రహీం, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బాలాజీ, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

ఆటో పంపిణీ

కల్వకుర్తి మండలం జిల్లెలకు చెందిన కుమ్మరి చంద్రయ్య కుటుంబానికి రూ.3.50 లక్షలతో కొనుగోలు చేసిన ఆటోను సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నారాయణరెడ్డి అందజేశారు.

మున్సిపల్ మాజీ చైర్మన్‌కు పరామర్శ

కల్వకుర్తి, ఆగస్టు 5: అనారోగ్యంతో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలాన్ని సోమవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి పరామర్శించారు. మాజీ చైర్మన్ ఆరోగ్యాన్ని గురించి వాకబు చేశారు. అలాగే కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలాన్ని సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీశైలం ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట చంద్రకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 5: మండలంలోని జిల్లెలో సోమవారం మృతి చెందిన డొక్క లాలమ్మ, నాప సత్యమ్మ కుటుంబాలకు గ్రామ మాజీ సర్పంచ్ రాములు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలను పరామర్శించి వ్యక్తిగత సాయం కింద ఒక్కొక్కరికీ రూ.3వేల చొప్పున సాయం అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రవిగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ బుద్దుల పర్వతాలు తండ్రి బుద్దుల కృష్ణయ్య వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి : వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 9-168/19, మహేంద్రనగర్ కాలనీ, అచ్చంపేట పట్టణ, నాగర్‌కర్నూల్ జిల్లా, వారు నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, అచ్చంపేట మునిసిపాలిటీ, టంగాపూర్ శివారులో గల భూమి సర్వే నం.26లో గల ప్లాట్ నెం. 41 వైశాల్యం 121.00చ॥గలు ఇందుకు సమానమగు 100.420చ॥మీ॥ల ప్లాటును శ్రీ పాత్కుల శ్యాంసుందర్ తండ్రి కీ॥శే॥ పాత్కుల పుల్లయ్య నివాసం అచ్చంపేట టౌన్ మరియు మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా గాలి దగ్గర తేది: 07-01-2023 రోజున డాక్యుమెంట్ నం.58/2023 అచ్చంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ద్వారా కొనుగోలు చేసినాను. అట్టి ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు 1767/2006, తేది 12-09-2006 గలది, తేది 02-08-2024 రోజున అందాజ సమయం ఉదయం గం॥10-30ని॥లకు నేను అచ్చంపేట నుండి నాగర్‌కర్నూల్ ఆర్.టి.సి బస్సులో వెళ్ళుచుండగా పోయినది. ఒకవేళ సదరు డాక్యుమెంట్ అసలు దస్తావేజు ఎవరైన కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలో ఈ దిగువ సంతకందారుని వద్ద సంప్రదించగలరు.

జి. రాజేందర్, అడ్వకేటు,
అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా.
సెల్: 9440231223

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **ARSHAD MOHAMMED IQBAL ANSARI,** R/o 1-4-130/4/c/6, New Town Arab Galli, Mahabubnagar 509001, hereby affirm in that my name in the passport, L6694527 mentioned as **ARSHAD MOHAMMED IQBAL ANSARI,** now I have changed my name as **ARSHAD ANSARI** S/o **LATE MOHAMMED IQBAL MOHAMMED ISHAQ .**
NT-MBNR

CHANGE OF NAME

★ I, **SALMA SULTANA W/o KHAJA AHMMED** R/o 4-6-88, Kissan nagar, Mahabubnagar Town and Dist.T.G. hereby state that recorded in my Husband passport bearing No L5415492 as **SALMA SULTANA.** My actual and correct name as per my aadhar, passport and Pan Card is **SALMA AFROZ W/o KHAJA AHMMED** vide affidavit no.**39AA 048085**, dated **27-06-2024.**
NT-MBNR

WANTED

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్ పోయినది

శ్రీమతి జి.సరళ భర్త జి.నాగరాజు, వయస్సు 36 సం॥లు, నివాసం ఇం.నెం.1-1, నెల్లికొండి గ్రా॥, చిన్నచింతకుంట మం॥, మహబూబ్‌నగర్ జిల్లా, తేది:01-08-2024 రోజు నేను నెల్లికొండి నుండి ఆర్‌టిసి బస్సులో మరికలకు వెళ్ళుతున్నప్పుడు నా బ్యాగ్ మిస్ అయింది. నా యొక్క రిజిస్టర్ డాక్యుమెంట్ నెం. 1227/1994 దీనికి సంబంధించిన డాక్యుమెంట్ పడిపోయినది. దయచేసి ఎవరికైన దొరికినచో నా యొక్క డాక్యుమెంట్ ఇవ్వగలరని కోరుకుంటున్నాను. నా యొక్క ఫోన్ నంబర్‌కు సంప్రదించగలరు.
7981363663

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

- అదనపు కలెక్టర్ సీతారామారావు
- జిల్లాలో ప్రారంభమైన స్వచ్ఛదనం-పచ్చదనం'

వంగూరు : పోల్కంపల్లిలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

తిమ్మాజిపేట : ఆవంచలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 5 : పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లిలో జరిగే 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో పాల్గొన్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు, మేనేజర్ అబ్దుల్‌సలాం, సిబ్బంది మురళి, శంకర్, ఆరిఫ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

వంగూరు, ఆగస్టు 5: మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. మండలంలోని పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత మనపైనే ఉందన్నారు. కా ర్యక్రమంలోఎంపీడీవో విజయభాస్కర్, తాసీల్దార్ కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పండిత్‌రావు, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, శంకర్, సతీశ్‌రెడ్డి, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పనుంతలలో..

ఉప్పునుంతల, ఆగస్టు 5 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండలంలోని కంసానిపల్లిలో సోమవారం నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. ప్రతి గ్రామంలో స్వ చ్ఛందగా తమ ఇంటి వద్ద కనీసం రెండు మొ క్కలను నాటాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, నాయకులు అనంతారెడ్డి, లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఆగస్టు 5 : తిమ్మాజిపేట మం డలంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమా న్ని సోమవారం ప్రారంభించారు. మండలంలోని చేగుంట గ్రామంలో ప్రత్యేకాధికారి, తాసీల్దార్ మోహన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలను నాటారు. తిమ్మాజిపేటలో ఎంపీడీవో లక్ష్మిదేవి ర్యాలీ నిర్వహించి, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరళ్లపల్లిలో సమావేశాన్ని నిర్వహించారు. బుద్ధసముద్రం, ఆవంచ గ్రామాల్లో ఏవో కమల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి కాలనీలను శుభ్రం చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 5 : వర్షకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని తాసీల్దార్ మురళిమోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఐనోల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుమలత అధ్యక్షత న నిర్వహించిన గ్రామ సభలో ప్రత్యేకాధికారి, తాసీల్దార్ మురళిమోహన్ పాల్గొని ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్‌లో జీహెచ్ఎం బాలస్వామితో కలిసి మొక్కలను నాటి నీరుపోశారు. కార్యక్రమంలో గ్రామస్తులు లింగారెడ్డి, రాంరెడ్డి, శంకర్, మల్లయ్య, కిరణ్, ప్రసాద్, శ్రీనివాసులు, చరణ్ పాల్గొన్నారు. అదేవిధంగా సింగారంలో పంచాయతీ కార్యదర్శి కె.మంజుల అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించి, గ్రామంలో ర్యాలీని చేపట్టారు. కార్యక్రమంలో లైన్‌మెన్ శంకర్, వీబీకే సరిత, వెంకటమ్మ, ఆశ కార్యకర్త ఇందిరమ్మ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, ఆగస్టు 5 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో మండల ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం'పై గ్రామసభ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్, మాచారం తదితర గ్రామ పంచాయతీల్లో మండల ప్రత్యేకాధికారి స్వామి, పదర మండలంలో ఇప్పలపల్లిలో డీఎల్‌పీవో వెంకటయ్య రైతువేదికలో కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో అధికారులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, ఆగస్టు 5 : మండల కేంద్రంతోపా టు మండలంలోని అన్ని గ్రామాల్లో 'స్వచ్ఛదనం-పచ్చదనం'పై సోమవారం వివిధ శాఖల అధికారులు విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యం పనులను చేపట్టాలన్నారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, అధికారులు కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధాకర్‌సింగ్, ఎంపీవో శ్రావణ్‌కుమార్, నాయకులు అబ్దుల్‌కరీం, చలపతిరావు, జగదీశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీలు నర్సింహ, శ్రీనివాసులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, ఆగస్టు 5 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా డీఆర్డీవో చిన్న ఓబులేశ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఆ గ్రామానికి అనుకూలంగా నర్సరీల్లో మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టి నాటడానికి సిద్ధంగా ఉంచామన్నారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్కనూ గ్రామ పంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి పరోసియా, ఏపీవో చంద్ర సిద్ధార్థ, గ్రామ కార్యదర్శి పవణ్‌కుమార్ ఉన్నారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 5: మానవ మనుగడ మొక్కల పెంపకం వాటిని సంరక్షించడంపైనే ఆధారపడి ఉన్నదని డీఆర్డీవో ఓబులేశ్ అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం మార్చాలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామం లో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చే యించారు. గ్రామంలో మొక్కలను నాటి వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన స మావేశంలో మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇళ్ల వద్ద మొక్కలను నాటి సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శి రమేశ్, హెచ్ ఎం వెంకటరమణ, పీడీ యాదయ్య ఉన్నారు.

బల్మూరులో..

బల్మూరు, ఆగస్టు 5 : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని తాసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీవో రాఘవులు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వం ప్రారంభించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం'ను ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రియాంకగణేశ్, శివగౌడ్, మోహన్‌రెడ్డి ఉన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, ఆగస్టు 5 : మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కతలప్ప, ఏపీఎం రజిత, ఏపీవో మల్లికార్జున్, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి ఉన్నారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, ఆగస్టు 5: మండలంలోని ఆ యా గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినారు. మండల కేంద్రంలో మండల స్పెషలాఫీసర్ సంతోష్‌రావు పాల్గొని స్వచ్ఛదనం- పచ్చదనం ర్యాలీలో పాల్గొని మొ క్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో, లక్ష్మణ్‌నాయక్, ఏపీవో నర్సింహ, ఐకేపీ సీసీ సునీల్‌కుమార్ రెడ్డి, గ్రామ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

పెంట్లవెల్లి, ఆగస్టు 5 : మండల కేంద్రం సమీపంలోని కేజీబీవీ విద్యార్థినులు కల్తీ ఆహారం తీసుకొని ఆస్వస్థకు గురైన ఘటనపై కలెక్టర్ సంతోష్ స్పందించి సోమవారం పెంట్లవెల్లి కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. వంటగదిలో అపరిశుభ్రంగా ఉండడంతో వంట చేసే సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతి గదులను తిరిగి విద్యార్థినులతో మాట్లాడి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడానికి గల కారణాలను తెలుసుకొని సరైన రిపోర్ట్‌ను అందించాలని డీఎంహెచ్‌వో రాజ్యాలక్ష్మిని ఆదేశించారు. ఘటనకు పూర్తి స్థాయి బాధ్యులైన కేజీబీవీ ప్రత్యేకాధికారి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పాఠశాలలో వంట సిబ్బందిని సైతం మార్చాలని ఆదేశాలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పాఠశాలకు తాగునీరు సదుపాయంతో ప్రత్యేక ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేజీబీవీకి నాణ్యత లేకుండా సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని తెలిపారు. అంతకుముందు 9, 10 తరగతి విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్‌తో తమకు పురుగుల అన్నం పెడుతున్నారని ఎస్‌వో స్వప్నకు ఫిర్యాదు చేస్తే కొటిందని కొంత మంది విద్యార్థినులు చెప్పడంతో కలెక్టర్ ఎస్‌వోపై చర్యలు తీసుకోవాలని విద్యాధికారి గోవిందరాజులును ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా వైద్యాధికారి రాజ్యాలక్ష్మి, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ

పెంట్లవెల్లి కస్తూర్బా పాఠశాలలో ఆదివారం ఫుడ్ పాయిజన్‌కు గురై కొల్లాపూర్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థులను బీఆర్ఎస్ మండల నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, పోతుల వెంకటేశ్వర్లు, విండో చైర్మన్ విజయరామారావు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రఫీ, రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో పాటు గురుకుల, కస్తూర్బా, హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేనిచో బీఆర్ఎస్ పార్టీ తరపున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

అమ్రాబాద్, ఆగస్టు 5 : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని పదర ఎస్సై రాజు అన్నారు. సోమవారం పదర మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. రోడ్ల వెంబడి మద్యం తాగి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖ ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహిస్తుందన్నారు.

గెల్వలాంబ ఉత్సవాలకు వేలం

వంగూరు, ఆగస్టు 5: మండల కేంద్రంలో ఈనెల 24నుంచి నిర్వహించే గెల్వలాంబ ఉత్సవాల కోసం సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ లెక్కించగా రూ.90,600 ఆదాయం వచ్చింది. అనంతరం ఉత్సవాల కోసం వేలం నిర్వహించారు. టికెట్ల వేలంలో మురళీగౌడ్ రూ.1.25 లక్షలకు దక్కించుకున్నాడు. కొబ్బరికాయల వేలంలో బాలమ్మ రూ.56వేలకు దక్కించుకోగా లడ్డూ వేలంలో మురళీగౌడ్ రూ.8వేలకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వెంకటస్వామి, వివిధ పార్టీల నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వల పరిశీలన

కాల్వను పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఈ సమ్మయ్య

వెల్దండ, ఆగస్టు 5: మండలంలోని చెదురుపల్లి శివారులో కేఎల్ఐ డీ-82 కాల్వ పనులను కేఎల్ఐ డిప్యూటీ ఈఈ సమ్మయ్య సోమవారం పరిశీలించారు. చెదురుపల్లి శివారులో ఉన్న తిరుపతి చెరువులోకి గతంలో కేఎల్ఐ ద్వారా కాల్వ తెంపి నీటిని విడుదల చేసేది. అయితే చెరువులోకి నీటిని విడుదల చేసేందుకు కాల్వకు తూంను నిర్మించాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని గ్రామ నాయకుడు జక్కు శ్రీనుయాదవ్ కోరగా.. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డిప్యూటీ ఈఈ కాల్వను పరిశీలించారు. కార్యక్రమంలో చెదురుపల్లి బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ ఉన్నారు.

పాఠశాలలో ప్రత్యేకాధికారి తనిఖీ

కోడేరు, ఆగస్టు 5 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యానిలయం మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలను సోమవారం కోడేరు మండల ప్రత్యేకాధికారి సుధాకర్‌సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పరసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థి ఎంపిక

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 5 : నూతనంగా వెలువడిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సీఎన్ఆర్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థిని తేజస్విని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేటకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు కవిత సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

వెల్దండ, ఆగస్టు 5: మండలంలోని ఎంజీ కాలనీతండా సమీపంలో రోడ్డుపక్కన గుంతలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం గుంతలో పడి ఉన్న మృతదేహాన్ని బాటసారులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి వెళ